


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  గురువారం 12-10-2023  సంపుటి : 06  సంచిక : 41  పేజీలు : 8  వెల : రూ 3-00

# ప్రపంచ ఆర్థికాభివృద్ధి కేంద్రంగా భారత్: ప్రధాని మోదీ



దిల్లీ: దేశ ప్రజల శక్తి, నైపుణ్యాల కారణంగానే ప్రపంచ ఆర్థికాభివృ ద్ధిలో భారత్ మెరుగైన స్థానానికి చేరుకుంటోందని ప్రధాని మోదీ అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్' పేరుతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ దేశాల వృద్ధి రేటు అంచనాలను విడుదల చేసింది. ఇందులో భారత్ వృద్ధి రేటు అంచనా 6.3 శాతంగా ఉంటుందని పేర్కొం ది. ఈ నేపథ్యంలో ఐఎంఎఫ్ అంచ నాలను ఉద్దేశించి ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. " దేశ ప్రజల శక్తి, నైపుణ్యాల కారణంగానే అంతర్జాతీ య ఆర్థికాభివృద్ధికి, ఆవిష్కరణలకు భారత్ కేంద్రంగా నిలుస్తోంది. సుసంపన్నమైన భారత్‌ను సాధించే దిశగా మన ప్రయాణాన్ని బలోపేతం చేస్తూ ముందుకు సాగుదాం. మన సంస్కరణలను మరింత పెంచుదాం" అని ప్రధాని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇటీవల భారత్ వృద్ధి రేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 6.5 శాతంగా పేర్కొంది. దానికి 0.2 శాతం తగ్గించి 6.3గా ఐఎంఎఫ్ అంచనా వేసింది. గత జులైలో భారత్ వృద్ధి రేటును 6.1 శాతంగా ఐఎంఎఫ్ పేర్కొనడం గమనార్హం. ఈసారి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా వృద్ధి రేటు భారత్ కంటే తక్కువగా ఉంటుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఆ దేశంలో నెలకొన్న స్థిరాస్తి విపణి సంక్షోభం కారణంగా వృద్ధి రేటు అంచనాలను తగ్గించినట్లు ఐఎంఎఫ్ పేర్కొంది.


# రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోండి: సీఎం జగన్



అమరావతి: వ్యవసాయం, పౌరసరఫరాల శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, సీదిరి అప్పరాజు, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీ నాగిరెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ గోపాల కృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి హరికిరణ్, ఉద్యానవన శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ ఎస్ శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు హాజర య్యారు. సమీక్ష సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా, మద్ధతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలిధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు మేలు జరిగేలా చూడాలిఎప్పటిలానే మిల్లర్లు, మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా నివారించాలిపీడీఎస్ ద్వారా మిల్లెట్లను ప్రజలకు పంపిణీ చేయాలిమిల్లెట్ల వినియోగం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై కరపత్రాలతో అవగాహన కల్పించాలిఈ ఏడాది రెండో విడత రైతు భరోసాకు సిద్ధం కావాలిఆర్బీకేల స్థాయిలో భూసార పరీక్షలు చేసే విధంగా అధికారులు అడుగులు ముందుకేయాలిచేయూత కింద మహిళలకోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించాలిబ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడం ద్వారా పాడి సహా ఇతర స్వయం ఉపాధి మార్గాలు ఏర్పాటు చేయాలి

# చంద్రబాబుకు హైకోర్టులో స్వల్ప ఊరట

## అంగళ్లు కేసులో అరెస్ట్ చేయొద్దంటూ ఆదేశాలు



అమరావతి,అక్టోబర్11 తనపై ఏపీ సీఐడీ నమోదు చేసిన కేసులపై చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ల విషయంలో ఏపీ హైకోర్టు స్వల్ప ఊరట ఇచ్చింది. అంగళ్లు కేసులో గురువారం వరకు అరెస్టు చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాత్రం వచ్చే సోమవారం వరకు అరెస్టు చేయవద్దని ఆదేశించింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ భోజన విరామం తర్వాత హైకోర్టులో వాదనలు కొనసాగాయి. ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉందని ఏజీ శ్రీరామ్ తెలిపారు. ఈ దశలో చంద్రబాబుకు మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని ఏజీ శ్రీరామ్ కోరారు. చంద్రబాబును అరెస్టు చేసే అవకాశం ఉందని.. చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. ఇప్పటికే చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. గత నెల రోజులకు పైనుంచి ఆయన రాజమహేంద్రవరం లోని సెంట్రల్ జైలులో ఉ ంటున్నారు. మరోవైపు, తనపై సీఐడీ నమోదు చేసిన కేసులు తప్పుడు అని, వాటిని కొట్టేయాలని చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ ఇంకా విచారణ దశలోనే ఉంది. విజయవాడ ఏసీబీ కోర్టులో చంద్రబాబు తరఫు న్యాయవాదులు వేసిన రైట్ టు ఆడియెన్స్ పిటిషన్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. అంగళ్లు, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుల్లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను, వాదనలో జరిగిన పరిణామాలను ఏసీబీ కోర్టు జడ్జికి చంద్రబాబు, సీఐడీ తరఫు న్యాయవాదులు వివరించారు. ÷బైర్ నెట్ కేసులో పీటీ వారెంటుపై వాదనలు వినిపించేందుకు తాము రెడీగా ఉ న్నామని సీఐడీ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు.

# ఈ నెల 13 వ తేదీన గోనెగండ్లలో జగనన్నకు చెబుదాం

## - స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

గోనెగండ్ల అక్టోబర్ 11 :-విభారే న్యూస్ ప్రతినిధి :-ఈనెల 13 వ తేదీన గోనెగండ్ల మండల కేంద్రం లో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోనెగండ్ల ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరిస్తామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

## తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు

# దరఖాస్తుల ఆహ్వానం



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 విభారె న్యూస్. చిప్పగిరి, మద్దికెర, హ్వాళగుంద మండలాల్లో ఆస్పిరేషన్ బ్లాక్ ఫెలోగా మండలానికి ఒకరు చొప్పున తాత్కాలిక ప్రాతిపదికన పనిచేసేందుకు 16వ తేదీ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కర్నూలు కలెక్టర్ జి. సృజన తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతతో డేటా అనాలసిస్, ప్రజంటేషన్ స్కిల్స్, సోషల్ మీడియా,తదితరాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొన్నారు . స్టైఫండ్ కింద నెలకు రూ. 55 వేల చొప్పున చెల్లిస్తారని చెప్పారు.......

# ఏడాదికి 40 వేల వీసాలే ఇస్తుంటే..
# లక్షలాది మందికి టోఫెలెలా?: నాదెండ్ల

తెనాలి: రాష్ట్ర ప్రభుత్వం టోఫెల్ శిక్షణ పేరుతో ఈటీఎస్ అనే సంస్థకు ఏటా రూ.వెయ్యి కోట్లు దోచిపెట్టడానికి సిద్ధమైందని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. గుంటూరు జిల్లా తెనాలిలో మీడియాతో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణల పేరిట దోచుకుంటోందని దుయ్యబట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఏడాదికి 40 వేల మందికి మాత్రమే అమెరికా వీసాలు ఇస్తుంటే.. లక్షలాది మందికి శిక్షణ ఇప్పిస్తామనటం ఎవరిని మోసం చేయ డానికి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తమ పార్టీ నేతలతో చేయించే బస్సు యాత్ర ప్రజలను మోసం చేయడాని కేనని విమర్శించారు. ముఖ్యమంత్రి మాత్రంహెలికాప్టర్‌లోతిరుగుతూ ప్రతి పక్షాలనుతిట్టడం కోసం ప్రజాధనం దుర్వినియోగంచేస్తున్నారనివిమర్శించారు.



# ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ గాసీఐ. ఎమ్ .చంద్రబాబునాయుడు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11 :-నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిదిలోని శిరివెళ్ల వలయాదికారిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన సిఐ ఎమ్ .చంద్రబాబునాయుడు బదిలీలో భాగంగా నంద్యాల జిల్లా ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ గా బదిలీ కావడం జరిగింది.నేడు జిల్లా ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ గా భాద్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి గారిని జిల్లా పోలీసు కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.అనంతరం జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.

# సమాజ సేవ చేయడమే ప్రధాన లక్ష్యం

## అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి
## అహోబిలానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపే లక్ష్యం




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్11 విభారెన్యూస్:- సమాజానికి సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని అహోబలం సినిమా నిర్మాత, పారిశ్రామికవేత్త శెట్టి విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని హరినగరం వద్ద అహోబలం మూవీ ప్రమోషన్ వేడుకలతో పాటు ప్రొడ్యూసర్ శెట్టి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టి విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం యొక్క గొప్పతనం,మహిమలు గురించి యావత్ ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతోనే అహోబలంమిస్టరీ ఆఫ్‌దిహిస్టరీ సినిమాను నిర్మించామన్నారు .శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో సినిమాను త్వరలో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలో ఓటీపీ లో కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా లక్ష్మీనరసింహ స్వామి పార్వేట ఉత్సవ కార్యక్రమాలను యునెస్కో సంస్థ వారికి డాక్యుమెంటేషన్ రూపంలో అందజేశామన్నారు. ఈ సంస్థ ద్వారా గుర్తింపు కలిగితేప్రపంచంలోనేఅతిముఖ్యమైన పుణ్యక్షేత్రంగా అహోబిలం విరాజిల్లుతోందన్నారుసమాజ సేవ చేయడమే ప్రధాన లక్ష్యం: సమాజ సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని శెట్టి విజయకుమార్ అన్నారు. రుద్రవరం మండలం ఆలమూరు తన స్వగ్రామం అని, తనకు ఆళ్లగడ్డ నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. అయితే తాను గడిపిన స్వస్థలమైన ప్రాంతంలో ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేయాలని సదుద్దేశంతో నన్ను అహోబిలం బలిజ సంఘీయుల అన్నసత్రానికి అధ్యక్ష నిర్వాహక బాధ్యతలు అప్పగించారన్నారు. నా సేవలను విస్తరింప చేయాలని ఉద్దేశంతో త్వరలోనే పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇస్తామన్నారు. అనంతరం శెట్టి విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా బలిజ సంఘాలు, ఇతరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అహోబలం సినిమా డైరెక్టర్ జగదీష్, నటీనటులు బైరం లక్ష్మీ శేఖర్, దూదేకుల శిరీష తో పాటు బలిజ సంఘం నాయకులు, ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు, టిడిపి నాయకులు గంగాధర్, సిద్ధం శివరాం, మైలేరి మల్లయ్య, ఉల్లి వెంకట సుబ్బయ్య, ఉల్లి గురప్ప, యామగురప్ప, పోలా గురుమూర్తి, కొల్లం పుల్లయ్య, పత్తి సత్యనారాయణ, బాలరాజు, బుడ్డా శెట్టి అంజి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

గురువారం 12-10-2023

## పశ్చిమాసియాలో యుద్ధప్రభావం

మెరుపుదాడికి దిగి వందలాది మందిని పొట్టన పెట్టుకున్న హమాస్ ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. ఇప్పటివరకు దాదాపు 1500 మందికిపైగా ముష్కరులను మట్టుబెట్టినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. తమ దేశం నుంచి బందీలుగా తీసుకెళ్లిన వారికి ఏమైనా హాని జరిగితే హమాస్‌ను భూస్థాపితం చేస్తామని ఇప్పటికే ఇజ్రాయెల్ తీవ్రంగా హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు తమ మద్దతు పలుకుతుండగా.. మరికొన్ని దేశాలు మాత్రం హమాస్ మిలిటెంట్ సంస్థకు వెన్నంటి నిలుస్తున్నాయి. ఇజ్రాయెల్.. యూదుల కోసం ప్రత్యేకంగా ఏర్పడిన దేశం. అంతేకాదు, ప్రపంచంలో యూదులు ఏ మూలన ఉన్నా సరే వారు తమ పౌరులేనని ప్రకటించిన దేశం. 1920 నుంచి 1940 వరకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యూదులు పాలస్తీనాకు తరలి వచ్చారు. అక్కడున్న అరబ్బులతో పొసగక ప్రత్యేక దేశం ఏర్పాటుకు ప్రయత్నించగా.. స్థానిక అరబ్బులు తీవ్రంగా వ్యతిరేకించారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఒట్టోమన్ సామ్రాజ్యం పతనం కాగా.. పాలస్తీనాపై బ్రిటన్ పట్టు పెంచుకుంది. ఈ క్రమంలో యూదులకు మాతృభూమిని ఏర్పాటు చేసే బాధ్యత బ్రిటన్ పాలకులపై పడింది.ప్రపంచ దేశాలలో ఉంటున్న యూదులంతా పాలస్తీనాకు తరలి రావడం మొదలు పెట్టారు. ఇది కాస్తా పాలస్తీనాలో ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకుని యూదులు, అరబ్బులకు పాలస్తీనా ప్రాంతాన్ని సమంగా విభజించే ప్రతిపాదన చేసింది. ఇరు వర్గాలకూ ముఖ్యమైన పవిత్ర జెరూసలెం ప్రాంతాన్ని అంతర్జాతీయ అడ్మినిస్ట్రేషన్ కింద ఉంచాలని చెప్పింది. యూదులు అంగీకరించినా అరబ్బులు వ్యతిరేకించడంతో ఐరాస ప్రతిపాదన అమలు కాలేదు.యూదులు, అరబ్బుల మధ్య ఉద్రిక్తతలు పెరగడం, పరిస్థితి చేజారిందని భావించిన బ్రిటన్ పాలకులు పాలస్తీనా నుంచి బయటకు వచ్చారు. 1948లో పాలస్తీనా నుంచి బ్రిటన్ వెళ్లిపోయింది. దీనిని అవకాశంగా మలుచుకున్న యూదులు ఇజ్రాయెల్ దేశాన్ని స్థాపించుకున్నారు. యూదులతో జరిగిన పోరాటంలో అరబ్బులు నిలవలేక తమ ఇండ్లూ, వాకిళ్లను వదిలేసి పారిపోయారు. అరబ్బులకు మద్దతుగా పొరుగు దేశాలు జోర్డాన్, ఈజిప్ట్ యుద్ధం చేసినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది.పాలస్తీనాలోని మెజారిటీ భూభాగాన్ని సొంతం చేసుకున్న యూదులు ఇజ్రాయెల్ దేశాన్ని స్థాపిస్తున్నట్లు ప్రకటించారు. పాలస్తీనాలో ఇటు జోర్డాన్ కొంత భూభాగాన్ని, అటు ఈజిప్టు మరికొంత భూభాగాన్ని ఆక్రమించాయి. జోర్డాన్ ఆక్రమణలో ఉన్న ప్రాంతాన్ని వెస్ట్ బ్యాంక్ అని, ఈజిప్టు స్వాధీనం చేసుకున్న ప్రాంతాన్ని గాజా స్ట్రిప్ అని నామకరణం చేశారు. ఈ ప్రాంతాల్లో అరబ్బులు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. జెరూసలెం ప్రాంతాన్ని పశ్చిమం వైపు ఇజ్రాయెల్ దళాలు, తూర్పు వైపు జోర్డానియన్ దళాలు పంచుకున్నాయి. తమ భూభాగం కోసం అరబ్బులు తరచుగా ఇజ్రాయెల్ తో పోరాడుతూనే ఉన్నారు.ఈ పోరాటంలో నుంచి హమాస్ మిలిటెంట్లు పుట్టుకొచ్చారు. 1967లో జరిగిన యుద్ధంలో అరబ్బులు తీవ్రంగా నష్టపోయారు. వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్ ప్రాంతాలు కూడా ఇజ్రాయెల్ ఆధీనంలోకి వచ్చేశాయి. 2005లో గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్ బయటకు వచ్చేసింది. అప్పటి నుంచి గాజా స్ట్రిప్ పాలన వ్యవహారాలను హమాస్ పర్యవేక్షిస్తోంది. అయితే, వెస్ట్ బ్యాంక్ మాత్రం ఇప్పటికీ ఇజ్రాయెల్ ఆధీనంలోనే ఉంది.ఇప్పటివరకు హమాస్ దాడులను ఖండిస్తూ.. 84 దేశాలు తమకు అనుకూలంగా ప్రకటన చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఏయే దేశాలు ఎవరెవరికి మద్దతిస్తున్నాయి?దాడులు జరిగిన విషయం ప్రపంచానికి తెలియగానే అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. హమాస్ దాడిని ఖండించిన ఆ దేశ అధ్యక్షుడు బైడెన్.. అమెరికా పూర్తి మద్దతు ఇజ్రాయెల్‌కు ఉంటుందని ప్రకటించారు. అంతేకాకుండా తమ దేశం నుంచి మందుగుండు సామగ్రి, సైనికులను పంపించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఇప్పటికే 2000 మంది సైనికులు ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. వీరితోపాటు ఫైటర్ జెట్ బృందం కూడా అక్కడికి వెళ్లింది. అవసరాన్ని బట్టి మరో 3000 సైనికులను, యుద్ధనౌకలను కూడా పంపేందుకు అమెరికా సిద్ధంగా ఉంది.యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడారు. మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టేందుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఇజ్రాయెల్ అవసరాలను తీర్చేందుకు ముందుంటామని సునాక్ హామీ ఇచ్చారు.హమాస్ దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. తన పూర్తి మద్దతును ఇజ్రాయెల్‌కు ప్రకటించింది. ఈ మేరకు నెతన్యాహుతో ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడారు. విపత్కర పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌కు యావత్ భారతావని అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సరే.. దాన్ని భారత్ నిస్సందేహంగా ఖండిస్తుందని ఈ సందర్భంగా మోదీ స్పష్టం చేశారు.పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ దాడిని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఖండించారు. దాడులను తిప్పికొట్టేందుకు ఇజ్రాయెల్‌కు తమ పూర్తి సహకారం ఉంటుందని ప్రకటించారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్‌జాగ్, ప్రధాని నెతన్యాహుతో మాట్లాడి దేశంలోని పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇజ్రాయిలీల రక్షణ, హక్కులను కాపాడేందుకు ఫ్రాన్స్ తనవంతు కృషి చేస్తుందని మేక్రాన్ వెల్లడించారు.

# చట్టసభల్లో దూదేకుల వారికి స్థానం కల్పించాలి

## డాక్టర్ బాబన్ దూదేకుల ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11 :- నంద్యాల పట్టణంలోని నూరు నర్సింగ్ హోమ్ ఆవరణంలో ఈనెల 29న గుంటూరులో జరిగే దూదేకుల సింహగర్జన సభను విజయవంతం చేయాలని లక్ష్యంతో నంద్యాల జిల్లా స్థాయి దూదేకుల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని నంద్యాల సంఘం నాయకులు వాసవి దస్తగిరి, ఆదాం సాహెబ్, సోమశేఖర్ తదితరులు తెలిపారు. దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబు అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశంలో గుంటూరు మహాసభకు సంబంధించిన పోస్టర్లు కరపత్రాలను బుధవారం నాడు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, అధ్యక్షులు దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ క్రాంతి, ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ హుస్సేనప్ప , బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్.బాబన్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అయినప్పటికీ ఇంతవరకు దూదేకుల వారు ఉమ్మడి రాష్ట్రంలో ఎవరు కూడా చట్టసభలలో ప్రవేశించలేదని, ఈసారి దూదేకుల వారికి చట్ట సభల్లో లో అవకాశం కల్పించిన పార్టీలకు మద్దతు ఇస్తామని, అన్ని రాజకీయ పార్టీలు వారికి కనీసం రెండు ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈసారి దూదేకుల వారికి అన్యాయం చేసిన అన్ని పార్టీలకు తగిన గుణపాఠం తెలుపుతామన్నారు ఈ కార్యక్రమంలో సంజామల మాజీ జెడ్పిటిసి చిన్నబాబు, డోన్ అబ్దుల్లా, జకీర్, రహిమాను, ఎర్రగుంట్ల పుల్లయ్య, వెస్ట్రన్ టైలర్ దస్తగిరి, ఆళ్లగడ్డ దత్తు, కాసిము, చాగలమర్రి బ్రహ్మయ్య, గోస్పాడు హుసేని, కరిమిద్దేల డాల్ స్వామి, గడివేముల మాజీ సర్పంచ్ జమాల్ , అవుకు బాలమదిలేటి, బండి ఆత్మకూరు మండలం మాజీ ఉపాధ్యక్షులు బాల హైసెని, నందికొట్కూరు గుండు సాహెబ్, కోలిమిగుండ్ల అబ్దుల్ ఖాదర్, కోవెలకుంట్ల గండి బాబు , దస్తగిరి తో పాటుగా జిల్లాకు చెందిన సుమారు 100 మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : ఎమ్మెల్యే- ఎమ్మెల్సీ..



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11 :-నంద్యాల పట్టణంలో 7వార్డు ఫరూక్ నగర్ లో కౌన్సిలర్ కలాం భాషా ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుండి వచ్చిన డ్రైనేజీ సమస్యల ను ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి కి ప్రజలు వివరించడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న అధికారుల ను ఆదేశించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. బుధవారం నాడు నూతన డ్రైనేజీలను 20 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ బాషా ప్రారంభించారు. వార్డు ప్రజలు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా. కమిషనర్ రవి చంద్రా రెడ్డి. మున్సిపల్ డీఈలు మదు కుమార్ జయబారత్ రెడ్డి. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి ,ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు కౌన్సిలర్స్,కలామ్ బాషా, సమ్మద్, వైసిపి నాయకులు గన్నికరిమ్, మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు

## గ్రీన్కో సంస్థ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి: సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11 :-పిన్నాపురం గ్రామంలో గ్రీన్కోడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న సోలార్ ప్రాజెక్టులో రోజురోజుకు మరణిస్తున్న కార్మికుల మరణాలపై కార్మిక శాఖ స్పందించాలని మరణాలకు కారకులైన గ్రీన్కో సంస్థ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్. బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పాణ్యం వద్ద పిన్నాపురం గ్రామంలో గ్రీన్ కోసం నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టులో పనిచేస్తున్న వలస కార్మికులు బీహార్ చత్తీస్గడ్ జార్ఖండ్ రాష్ట్రాల నుండి వేలాదిమంది పనిచేస్తున్నారని వారికి కంపెనీ యాజమాన్యం సరైన సౌకర్యాలు. భద్రత కల్పించకపోవడంతో అనేక కారణాల వల్ల పనిచేస్తున్న సమయంలో కార్మికులు మరణించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా కార్మిక శాఖ అధికారులు గ్రీన్ కో సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్యను గుర్తించాలని పోలీస్ అధికారులు మరణాలపై గ్రీన్ కో సంస్థ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బాబుతో మేము సైతం 29వ రోజు... రిలే దీక్షలు






విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 11 నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో "మేము సైతం" అంటూ డోన్ లో 29వ రోజు బేతంచేర్ల మండలం, సిమెంట్ నగర్, గోరుమానుకొండ గ్రామ టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కమతం కాటమయ్య గారు,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ సంఘీభావం తెలుపి సాయంత్రం 5గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. దీక్ష లో కూర్చున్నా వారు:సిమెంట్ నగర్:-రాముడు, ఉరుకుందు, వాసు, సురేష్, వెంకటేష్, మాబుసుభాన్,ఇస్మాయిల్, సూరి,అంజినేయ్య, ఆనందు,శేఖరయ్య, బుజ్జి, వెంకటరాముడు, మధు , గోవిందు , మహేష్, నరసింహ ,సుబ్బయ్య, మస్తాన్ వలీ, ప్రసాద్.గోరుమానుకొండ:-వీరాంజనేయులు, రాజశేఖర్, చంద్రశేఖర్, తిరుమలేష్, రవికుమార్, బాబు, వినోద్, గుర్రమ్ గోపి, విష్ణు వర్ధన్,సంఘీభావం తెలిపిన వారు:డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్టీ సెల్ కమిటీ నాయకులు రవీంద్ర నాయక్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, అడ్వకేట్ భాస్కర్, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, తాడురు రమణయ్య, నాగేశ్వరరావు,గోవిందరెడ్డి, బేతంచేర్ల మండలం ఉపాధ్యక్షులు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు

## శానిటేషన్ మస్టర్ ను తనిఖీ చేసిన కమిషనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11 :-. నంద్యాల పట్టణంలో ఉదయం 05:00 గం.ల నుంచి మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి అసిస్టంట్ కమిషనర్ వెంకట దాస్ , శానిటరీ సూపర్వైజర్ లక్ష్మినారాయణ , మునిసిపల్ సిబ్బంది రైతునగర్, మునిసిపల్ ఆఫీస్ 35 వార్డ్, విశ్వనగర్ , 14,15 వార్డ్, ఎస్ బీఐ కాలనీలో శానిటేషన్ మస్టర్ పాయింట్స్ అటెండెన్స్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం డ్రైనేజీ కాలువలను శానిటేషన్ పనులను పరిశీలించారు. శానిటేషన్ పై పలు సూచనలు చేశారు. కమిషనర్ వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## కుక్కలు ఉన్నాయి పిక్కలు జాగ్రత్త



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11 :-నంద్యాల పట్టణంలో 39వవార్డ్ శౌరెడ్డి హాస్పిటల్ బ్యాక్ సైడ్ సందులో కుక్కల బెడద,డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు .కాలువలు నిండి రోడ్ల పైకి మురుగు నీరు వచ్చి దోమలు అధికంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కుక్కల బెడద కూడా అధికంగా ఉండడంతో చిన్న పిల్లలు బయటకు రావాలంటే కుక్కలు కరుస్తాఏమోనని బయపడుతున్నామని అన్నారు .గతంలో ఊర కుక్కల ను కట్టడి చేయాలని సచివాలయం సిబ్బందికి తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు .ఇప్పటికైనా మున్సిపల్ చైర్ పర్సన్. అధికారులు స్పందించి వార్డులో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను ,కుక్కల సమస్యలను పరిష్కరించాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

## సీఎం జగన్ ప్రజల చెవుల్లో పూలు పెట్టారు..

### అమరావతిలో వినూత్న నిరసన

అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాజధానిలో రైతులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చంద్రబాబు అరెస్టుతో తమకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి జగన్..ప్రజల చెవుల్లో పూలు పెట్టారని రైతులు ఆరోపించారు. తుళ్లూరు మండలం వెంకటాపాలెంలో జగన్ తీరును నిరసిస్తూ రైతులు చెవుల్లో పూలు పెట్టుకొని ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తుళ్లూరు దీక్షా శిబిరంలోనూ ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ శౌర్యయాత్ర



కోడుమూరు అక్టోబర్ 11 విభారె న్యూస్.కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు నగరం, వర్కురు కల్లపరి పులకుర్తి గ్రామాలలో శౌర్యయాత్రలలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ శౌర్య జాగరణ యాత్రలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి నటరాజ్ ఆరోగ్యభారతి ప్రముక్ లోకేశ్వర్ రెడ్డి అల్లిసోమప్ప కంద కార్యవాహక శంకర్ తదితరులు చిన్న అశోక్ శివ అయ్యన్న తోటన్న బిజెపి నాయకులు నరేష్ అశోక్ బి.తిమ్మరాజు బెస్తఈరన్న వేల్పులగోపాల్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా జరుగుతున్న ఈశౌర్య యాత్రను ప్రజలు విజయవంతం చేయాలని భక్తి శ్రద్ధలతో కులమతాలకతీతంగా నిలిచేలా సాగాలని పిల్లలకు పెద్దలకు మన భారతదేశ సంస్కృతిని సాంప్రదాయాలను గుర్తుచేస్తూ మనమందరం కలిసి పాటు పాడాలన్నారు.

# ఉనికి కోసమే ఎమ్మెల్యేపై భూమ కిషోర్ రెడ్డి ఆరోపణలు

**గెలిపించిన ఓటర్లకు సమాధానం చెబుతాం ఎమ్మెల్యే వరకు ఎందుకు నీవు నాకు పోటీకి సిద్ధమా ఎంపీపీ గజ్జల**

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 విభారె న్యూస్ : ఆళ్లగడ్డ తాలూకా బిజెపి పార్టీలో భూమా కిషోర్ రెడ్డి ఉనికి కోసమే మా నాయకుడు శాసనసభ్యులు గంగుల నాని పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే కార్యాలయావరణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తనను మర్చిపోతారని భూమా కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే పై బురద చల్లుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే గంగుల నాని ఆళ్లగడ్డ నియోజకవర్గం లో సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ఇంటింటికి వెళ్లి తెలియజేస్తున్నారాన్నారు. నీవు ఉనికి కోసం నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావని నీవే పెద్ద తాగుబోతు అని ఆరోపించారు. 2014 ఎన్నికల సమయంలో మీ పిన్ని మరణించడం, తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో మీ బాబాయ్ నీవు తాగుబోతు అని టికెట్ ఇప్పించలేదన్నారు. గంగుల కుటుంబం జమిందార్ కుటుంబం అని అంటున్నామని ఎప్పటికీ గంగుల కుటుంబం జమిందార్ కుటుంబమే అని అన్నారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం వైకాపా నాయకులు కమిషన్లు అడుగుతున్నారని రుజువు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి సంక్షేమం ఆళ్లగడ్డ నియోజకవర్గం లో జరగలేదని నీవు అంటున్నావని అదే రిఫ్రెండంగా ఎంపిటిసి కి నేను రాజీనామా చేస్తానని, నాపై నీవు పోటీకి నిలబడెందుకు సిద్ధమా అని అన్నారు. గెలిచి ప్రజల్లో నీ సత్త చాటాలని సవాల్ చేశారు. గంగుల కుటుంబం వెంట మేము సైనికులుగా పనిచేస్తామన్నారు. మసి గుడ్డలు కాల్చివేసి మా ముఖంపై వేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఎమ్మెల్యేగా నీవు పోటీ చేసేందుకు అర్హత ఉందా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి జవాబుదారీ ఘనంగా గంగుల కుటుంబం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయిబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లురు సుధాకర్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారీ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైకాపా ఇంచార్జి గోపవరం నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మండల కార్యదర్శి గా రంగముని ఎన్నిక





పెద్దకడబూరు అక్టోబరు 11:( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం కంబళదిన్నె గ్రామానికి చెందిన బోయ రంగముని పెద్దకడబూరు మండలం కార్యదర్శిగా ఎన్నికయ్యారు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాబ్)యూని యన్ మండల కార్యదర్శి గా రంగముని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మంగళవారం కర్నూల్ లో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా అధ్యక్షుడు నరేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ అధ్యక్షతన యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి జాబ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల లక్మన్న, రాష్ట్ర అధ్యక్షుడు రవితేజ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు అనంతర మండల ఉపాధ్యక్షులు షఫీ.రుషి.రాజేష్. కోశాధికారి రామకృష్ణ. ప్రధాన కార్యదర్శి బజారి. సహాయ కార్యదర్శిలు నరసింహ. భీమన్న. ఆశీర్వాదం. మండల కమిటీ సభ్యులు లక్ష్మన్న బాబు. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నుకోబడిన సభ్యులకు రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా నాయకులు.మండల నాయకులు.సన్మానం చేశారు.

# బీసీలకు పెద్దపీట వేసిన ఘనత చంద్రబాబుదే

**తెదేపా హాయాంలో నే బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు**

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11 విభారె న్యూస్ :– తెలుగుదేశం పార్టీ హాయంలోనే బీసీలకు బీసీలకు న్యాయం జరిగిందని ఎన్నో సంక్షేమ పథకాలను బీసీల కోసం ప్రవేశపెట్టడం జరిగిందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ 30 రోజులుగా రిలే నిరాహార దీక్షలు ఆళ్లగడ్డలో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు దీక్షలో పాల్గొనడం జరిగింది. వీరికి సంఘీభావంగా భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా



భూమా అఖిలప్రియ తో పాటు దీక్షలో పాల్గొన్న టిడిపి బీసీ సెల్ నాయకులు

ప్రభుత్వం బిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ కాపు చేనేత మత్స్యకార కార్పొరేషన్ లో ఏర్పాటు చేయడం జరిగింది కానీ నిధులు మంజూరు చేయక వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. బీసీల సంక్షేమం కోసం పాటుపడింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. వైకాపా నాయకులకు ప్రోటోకాల్ కోసమే ప్రభుత్వం ఈ కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని విమర్శించారు. నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయడమే కాకుండా, కులవృత్తుల వారికి, చేతి వృత్తుల ద్వారా ప్రయోజనం పొందే దానికి కావలసిన పనిముట్లను అందజేయడం జరిగిందన్నారు. బీసీలను ఆర్థికంగా మెరుగుపరిచేందుకు అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఏ తప్పు చేయని మా నాయకుడు చంద్రబాబు ను వైకాపా ప్రభుత్వం కుట్రపన్ని అక్రమ అరెస్టు చేయించడం జరిగిందన్నారు. బీసీ సెల్ ద్వారా ఆయన అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాలచంద్రుడు, ఆళ్లగడ్డ బీసీ సెల్ నాయకులు నాగేశ్వరరావు, లింగమయ్య, దూదేకుల మస్తాన్, గుర్రప్ప ,పుల్లయ్య, శ్రీనివాసులు, లింగమయ్య, గౌడ్, రమేష్, ఓబులేసు, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన, టీడిపి కూటమిలోకి బిజెపి?

విజయవాడ, అక్టోబరు 11, ఏపీలో కమలనాథులు ఆలోచనలో పడ్డారా? కేంద్ర నాయకత్వం పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారా? పొత్తు ఉంటుందా? లేదా? అని తేల్చి చెప్పాలని బిజెపి అగ్రనాయకత్వాన్ని కోరుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఢిల్లీ వెళ్లడం అందుకేనని తెలుస్తోంది. కొద్దిరోజులు కిందట విజయవాడలో బిజెపి కోర్ కమిటీ సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. తన భాగస్వామ్య పక్షమైన జనసేన టిడిపి తో వెళ్లడాన్ని సమావేశంలో చర్చించారు. టిడిపి, జనసేన తో కలిసి నడవడం శ్రేయస్కరమని కొందరు నేతలు అభిప్రాయ పడ్డారు.ఏపీలో ఆ రెండు పార్టీలతో కలిసి వెళ్లాలా? లేకుంటే ఒంటరి పోరుకు సిద్ధం కావాలా? అన్నది బిజెపి ఆగ్రనేతలు సీరియస్ గా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ తరుణంలోనే పురందేశ్వరికి హుటా హుటిన ఢిల్లీ రప్పించుకున్నట్లు తెలుస్తోం ది. ఆదివారం సాయంత్రం ఆమె కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో భేటీ అయ్యా రు. పొత్తుతో పాటు ఏపీకి సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. నేడు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను సైతం పురందేశ్వరి కలుస్తారని సమాచారం.తాజా రాజకీయ పరిణామాలతో కేంద్ర పెద్దలు పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. సోము వీర్రాజు అధ్యక్షుడిగా ఉన్నప్పుడు టిడిపి తో కలిసే ప్రసక్తి లేదని.. జనసేన తో మాత్రమే తమ నడుస్తామని చెప్పుకొచ్చే వారుపురందేశ్వరిఅధ్యక్షురాలిగా బాధ్యత లు తీసుకున్నాక టిడిపి పై సానుకూలంగా ఉన్నారు.పొత్తు ఉండాలని బలంగా కోరుకుంటు న్నారు.సమయంలో చంద్రబా బు అరెస్టు వెనుక కేంద్ర పెద్దల హస్తము ఉందని వైసీపీ సంకేతాలు ఇవ్వడం పైన బీజేపీ అగ్ర నేతలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది.

# కృష్ణా జలాల వివాదం...కొత్త ట్రిబ్యునల్

తిరుపతి, అక్టోబరు 11, రెండు తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణా జలాల పున:సమీక్షకు అంగీకారం తెలిపి బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు కొత్త నిబంధనల పరిశీలనా బాధ్యత అప్పగిస్తూ కేంద్ర క్యాబినెట్ తీర్మానించింది. ఈ నిర్ణయంతో సీమాంధ్ర సాగుకు సంకెళ్లు వెయ్యడమే అవుతుంది. ఇది ప్రధానంగా రాయలసీమపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని సాగునీటి రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కృష్ణా జలాల పంపకం జరిగితే శ్రీశైలం కుడి కాలువ ద్వారా కర్నూలు జిల్లాలో గోరుకల్లు 10 టీఎంసీలు, అవుకు 3 టీఎంసీలు, వెలుగోడు జలాశయం 16 టీఎంసీలు, బ్రహ్మంగారి మఠం 17 టీఎంసీలు, ఎస్ ఆర్ –11.8 టీఎంసీలు, ఎస్ ఆర్ 22.27 టీఎంసీలు. కడప జిల్లాలో గండికోట 26 టీఎంసీలు, చిత్రావతి, మైలవరం, పైడిపాలెం, వంటి రిజర్వాయర్లకు చుక్క నీరు రాదు. ఈ రిజర్వాయర్లకు నీరు రాకపోతే కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో ఆయకట్టు ఎడారిగా మారనున్నది. లక్షల ఎకరాలు బీడు భూములుగా మారనున్నాయి. రాయలసీమ వాసులకు గుక్కెడు మంచినీరు దొరకడం కూడా కష్టం కాబచావత్, బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునళ్లు ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెరి సగం పంచాలని తెలంగాణ సీఎం కేసీఆర్ చేస్తున్న వాదనకు అనుగుణంగానే కేంద్రం నిర్ణయం తీసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పాతరేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని అంశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు అడుగడుగునా అన్యాయం చేస్తూనే వున్నది. ఒక పక్కన విభజన హామీలు. ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టగా, ఇప్పుడు తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకు నీటి వాటాల పునఃసమీక్షతో ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు బీటలు బారుస్తుంది. ప్రధానంగా ఇది రాయలసీమ సాగునీటి అవసరాల హక్కులను కాలరాయడమే అవుతుంది. కర్నాటక ఎన్నికలలో లబ్ధి పొందటానికి తుంగభద్ర డ్యామ్ పై భాగంలో నిర్మిస్తున్న ఎగువభద్రను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడమే కాకుండా బడ్జెట్లో రూ. 5,300కోట్లు కేటాయించింది కేంద్రం. ఎగువభద్ర మొదటి రెండు దశల్లో 48 టీఎంసీల నీటిని తుంగభద్రకు రాకముందే మళ్లిస్తున్నారు .కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా రాయలసీమ ప్రయోజనాలు పూర్తిగా ప్రమాదంలో పడినట్లే. ఈ దురాగతాన్ని, దుశ్చర్యను అడ్డుకోవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రం చేతిలో కీలుబొమ్మగా మారి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారు. కేబినెట్ నిర్ణయం తర్వాత 48 గంటలలోపే బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌ను కొనసాగిస్తూ ప్రాజెక్టుల వారీగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నీటి కేటాయింపులు నిర్వహించేలా గెజిట్‌ను కూడా కేంద్రం విడుదల చేసింది. ఆ సమయంలో ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీలోనే ఉన్నా రాష్ట్రానికి జరిగే తీవ్ర నష్టాన్ని కేంద్రానికి గట్టిగా వివరించి కేంద్రం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయకపోగా, మొక్కుబడిగా లేఖ రాసి జగన్ రెడ్డి చేతులు దులుపుకోవడం చూస్తే ఆయనకు రాష్ట్ర ప్రయోజనాలపై ఎంత ప్రేమ వున్నదో ప్రజలే అర్థం చేసుకోవాలి.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి

**ఎడారిగా మారనున్న సీమ**



కృష్ణా జలాల్లో సగం వాటా కావాలన్న కేసీఆర్ డిమాండ్‌పై జగన్ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ఏపీ, తెలంగాణ మధ్య 811 టీఎంసీలలో 512, 299 టీఎంసీల వాటా మాత్రమే ఉందంటూ బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు అమలు కావాల్సిందేనని పట్టు బట్టనూ లేదు. కృష్ణా నదీ జలాలకు సంబంధించి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలను కలిపి కాకుండా కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు ప్రత్యేకంగా ట్రైబ్యునల్ ఎలా వేస్తారంటూ జగన్ అభ్యంతరమూ వ్యక్తం చేయలేదు. ట్రైబ్యునల్ వేయడం వల్ల ఎదురయ్యే సమస్యలనూ ప్రస్తావించలేదు. నదీ పరీవాహక ప్రాంతంలో నిర్మించిన ప్రాజెక్టులకే కేటాయింపులు పరిమితం చేయాలన్న కేసీఆర్ వాదనకూ జగన్ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ఈ నెల 4వ తేదీన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్‌లో కొత్త ట్రైబ్యునల్ వేయాలన్న కేసీఆర్ డిమాండ్ మేరకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు తెలుగు రాష్ట్రాల నదీ జలాల పంపకాల బాధ్యతను అప్పగించామని కేబినెట్ నోట్‌లో కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ రోజు అపెక్స్‌లో కేసీఆర్‌ను నిలువరించి. కృష్ణా జలాలపై కేంద్రం జారీ చేసిన గెజిట్ రాష్ట్రానికి గొడ్డలి వేటేనని కేంద్రం ఇచ్చిన గెజిట్ అమలైతే మొత్తంగా 30 లక్షల ఎకరాలకు శాశ్వతంగా చుక్కనీరు అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు.బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల నీటిలో ఆంధ్రప్రదేశ్ వాటా 512 టీఎంసీలు. అనేక ఏళ్లుగా వాడుకుంటున్న హక్కు పున:సమీక్షకు సిద్ధం కావడం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే. తెలంగాణలో చట్ట విరుద్ధంగా 299 టీఎంసీల నిలువతో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు చట్టబద్ధత కల్పించి, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో ప్రయోజనం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీనివల్ల దిగువ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో సాగుకు సంకెళ్లు పడనున్నాయి. నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల కింద మొత్తంగా 30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లేక ఎడారిగా మారే ప్రమాదముంది.2014 పునర్విభజన చట్టంలో ఆమోదించిన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రయోజనాలకు పంగనామాలు పెడుతూ తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ బరితెగించింది. తన కేసుల కోసం జగన్ కేంద్రానికి లొంగిపోయి చివరికి కృష్ణా జలాలను కూడా కృష్ణార్పణం చేశారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మూలంగా రాష్ట్ర ప్రయోజనాలకు హాని కలుగుతుందన్న అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమవుతోంది. ఇక రాష్ట్రాలన్నిటినీ సమ దృష్టితో చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలన్న దుష్ట తలంపుతో వ్యవహరిస్తున్నది. కేంద్రం తీసుకొన్న నిర్ణయంతో అనుమతుల్లేకుండానే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన, నిర్మిస్తున్న ప్రాజెక్టులన్నీ సక్రమం కానున్నాయి. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కొత్తదని ఇప్పటికే బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ చెప్పింది. ట్రైబ్యునల్ దానికి నీటి కేటాయింపులు జరిపితే ఆంధ్రప్రదేశ్‌కే తీవ్ర నష్టం వాటిల్లనున్నది. ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి తన రాజకీయ ప్రయోజనాలు తప్ప,రాష్ట్ర ప్రయోజనాలు పట్టడంలేదు. విభజన చట్టాన్ని తుంగలో తొక్కి, బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును దిక్కరిస్తూ ఏక పక్షంగా కృష్ణాజలాలు పంపిణీకి కేంద్రం నిర్ణయం తీసుకోవడం అసంబద్ధ మైనదే కాదు రాజ్యాంగ వ్యతిరేకం కూడా. కృష్ణా జలాల్లో పెంపకానికి కేంద్రం నిర్ణయం తీసుకొంటే జగన్ ఎందుకు మాట్లాడరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగన్ తెలంగాణలో వున్న తన ఆస్తులు కాపాడుకునేందుకే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారని విమర్శిస్తున్నారు. కృష్ణా జలాల అంశంలో సీఎం జగన్ రెడ్డి బాధ్యత లేకుండా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అమలులోనికి వస్తే తనకు రాజకీయ జన్మనిచ్చిన రాయలసీమకు ఉరి బిగించబోతుందన్న ఆలోచన చెయ్యకుండా, 2016లో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ తీర్మానాన్ని గుర్తు చేయకుండా జగన్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించినప్పుడే జగన్ అభ్యంతరం చెప్పక పోవడంతో జగన్ రెడ్డి మెతక వైఖరిని ఆసరాగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బచావత్ ట్రైబ్యునల్ 811 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయిస్తే కేసీఆర్ మాత్రం చెరి సగం నీటి వాటాను డిమాండ్ చేస్తున్నా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నోరుమెదపలేదు. జగన్ సీఎం అయ్యాక తెలంగాణ ప్రభుత్వం అనుమతుల్లేకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినా మౌనంగా వున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తెరపైకి తెచ్చినా ఎన్‌జీటీ స్టే ఇవ్వడంతో పనులు నిలిచిపోయాయి. స్టే ఉత్తర్వుల ఎత్తివేత దిశగా జగన్ రెడ్డి ఒక్క ప్రయత్నం కూడా చేయలేదు. బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ అవార్డును ఇంతవరకు నోటిఫై చేయని ప్రస్తుత పరిస్థితుల్లో మళ్ళీ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలాల పంపిణీ వ్యవహారాన్ని తేల్చే బాధ్యతను మళ్లీ అదే ట్రైబ్యునల్‌కు కేంద్రం కట్టబెట్టడం అంటే ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో మట్టి కొట్టడమే. బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పుపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తుండగా. జలాల పంపిణీ బాధ్యతను కూడా కొత్తగా దానికెలా అప్పగిస్తారు? రాష్ట్రానికి శరాఘాతం లాంటి నిర్ణయాలను కేంద్రం తీసుకుంటున్నా ముఖ్యమంత్రి జగన్ ఎందుకు మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటి?

# విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించిన రైతులు



పెద్దకడబూరు అక్టోబరు 11 (విభారె న్యూస్)పెద్దకడుబూరు మండలంలోని దొడ్డిమేకల గ్రామ రైతులు పెద్దకడబూరు విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించారు. సబ్ స్టేషన్ వద్ద బైఠాయించి విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత వారం రోజులుగా పగలే 9 గంటల విద్యుత్ ను సరఫరా చేయాలని కోరుతూ గత వారం రోజులుగా కేవలం 5 గంటలే కరెంట్ సప్లయిచేస్తున్నారని,దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాత్రి వేళలో కరెంటు సప్లయి వద్దని, పగలే 9 గంటలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వేలా పాళా లేకుండా విద్యుత్ కోతలతో రైతులకు వేలా పాళా లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతు లక్ష్మీకాంతరెడ్డి స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా వద్దని పగలే 9 గంటలు విద్యుత్ ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.


# విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించిన రైతులు




పెద్దకడబూరు అక్టోబరు 11 (విభారె న్యూస్)పెద్దకడుబూరు మండలం దొడ్డిమేకల గ్రామ రైతులు పెద్దకడబూరు విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించారు. సబ్ స్టేషన్ వద్ద బైఠాయించి విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత వారంరోజులుగాపగలే 9 గంటల విద్యుత్ ను సరఫరా చేయాలని కోరుతూ గత వారం రోజులుగా కేవలం 5 గంటలే కరెంట్ సప్లయిచేస్తున్నారని,దీంతోచాలాఇబ్బందులు పడుతున్నామన్నారు. రాత్రి వేళలో కరెంటు సప్లయి వద్దని, పగలే 9 గంటలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వేలా పాళా లేకుండా విద్యుత్ కోతలతో రైతులకు వేలా పాళా లేకుండా విద్యుత్ సరఫరా చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతు లక్ష్మీకాంతరెడ్డి స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా వద్దని పగలే 9 గంటలు విద్యుత్ ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 21వ తేదీ జరుగు కాంగ్రెస్ సాధికారక సభ వాయిదా



పెద్దకడబూరు అక్టోబరు 11 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం కాంగ్రెస్ పార్టీ నేతలు కురువ గుడిసె నరశింహులు, బొగ్గుల పరమేష్ ఈ నెల 21వ తేదీ మంత్రాలయంలో జరిగే సాధికారక బహిరంగ సభ వాయిదా పడినట్లు బుధవారం పెద్దకడబూరులో పరమేష్ మాట్లాడుతూ 2023 అక్టోబర్ 21న మంత్రాలయంలో సాధికారిక సభను నిర్వహించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ భావించిందని, అయితే 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రకటనతో ఏఐసీసీ అధ్యక్షులు మలిఖార్జున ఖర్గే బిజీగా ఉన్నందున వాయిదా పడినట్లు తెలిపారు.

## బెట్టింగుల జోలికి వెళితే కఠిన చర్యలు: బేస్తవారిపేట ఎస్ఐ నరసింహారావు

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట యువకులను భ్రమ పెడుతూ అధిక మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని కంభం ఎస్సై నరసింహారావు మండల ప్రజలను, యువకులను హెచ్చరించారు. ఐ.సి.సి క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో మండలం లో పోలీస్ నిఘా బలపరచి విస్తృతంగా తనిఖీలు చేయటం జరుగుతుందని, బెట్టింగ్ అంటూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్సై పులి రాజేష్అన్నారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించనని హెచ్చరించారు. బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు గారు అన్నారు.

# కారు బైకు ఢీ, ఎమ్మిగనూరు ఎస్సీ కాలనీ వాసులకు తీవ్ర గాయాలు

### గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించిన కదిరికోట ఆదెన్న, కనకవీడు రాజు





గోనెగండ్ల అక్టోబర్ 11:- విభారే న్యూస్ ప్రతినిధి :-గోనెగండ్ల గ్రామ సమీపంలో... భారత్ గ్యాస్ గోడౌన్ దగ్గర కారు బైకు ఢీ కొన్నాయి. ఎమ్మిగనూరు పట్టణం ఎస్సీ కాలనీ నాలగిండ్ల గేరి నివాసులైన మద్దమ్మ కుమారుడు ఫ్రాంచీస్ భార్యాభర్తలు బైక్ పై ఎమ్మిగనూరుకు వస్తుండగా స్కూటర్ వెనుక భాగం వస్తున్న కర్ణాటక కు చెందిన కారు టైరు పేలి బైక్ను ఢీ కొట్టింది. దీంతో స్కూటర్ పై ఉన్న వారి తీవ్ర గాయాలయ్యాయి. అటువైపు గోనెగండ్ల నుండి ఎమ్మిగనూరుకు వస్తున్న టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకవీడు రాజులు ప్రమాదంను చూసి వెంటనే 108 కు సమాచారమిచ్చి అంబులెన్స్ లో గాయాలైన వారిని ఎక్కించి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పింది.

# కొడుకు ప్రేమ కోడలు వచ్చేవరకు... కూతురు ప్రేమ జీవితాంతం..





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 11 తల్లిదండ్రులను ప్రేమించడంలో ఆడపిల్లలను మించిన వారు ఇంకొకరు ఉండరని నేడు డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జరిగిన ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ తెలిపారు. తనకు వివాహం జరిగి అత్తారింటికి వెళ్లిపోయినా సరే.. తల్లిదండ్రుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం తను ఎప్పటికీ మరచిపోదన్నారు.అందుకే పెద్దలు 'కొడుకు ప్రేమ కోడలు వచ్చే వరకూ.. కూతురి ప్రేమ జీవితాంతం' అని అంటూ ఉంటారు.కోవిడ్ 19 మహమ్మారి తర్వాత మానవ సంబంధాల్లో ఏర్పడ్డ సంఘర్షణల నేపథ్యంలో బాలికలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు విద్య, శారీరక, మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు సంబంధించిన స్ఫూర్తిదాయకమైన కథనాలను, వీడియోలను అందరితో పంచుకోవాలన్నారు. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి వారి మానవ హక్కులను నెరవేర్చే దిశగా వారిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించింది. అణగారిన బాలికల హక్కుల తరఫున గొంతు కావాలనేదే ఈ రోజు ప్రాముఖ్యత. బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు, విద్యలో సమాన అవకాశాలు, లింగ-ఆధారిత వివక్ష, బాలికలపై హింసలేని సమాజ నిర్మాణం కోసం ఈ దినోత్సవం సందర్భంగా ప్రతినబూనాలన్నారు.ఇక మన దేశంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పిస్తూ.. ఆడపిల్లల హక్కులు, స్త్రీ విద్య, ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పిస్తూ, బేటీ బచావో బేటీ పడావో అనే కార్యక్రమం చేపట్టింది ఈ సంవత్సరం "ఇన్వెస్ట్ ఇన్ గర్ల్స్, అవర్ లీడర్షిప్, అవర్ వెల్ బీయింగ్" అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుతున్నారు.బాలుర నిష్పత్తితో పోల్చుకుంటే, బాలికల సంఖ్య రోజురోజుకూ తగ్గుతుంది. వారిపై లైంగిక వేధింపులు కూడా పెరుగుతున్నాయి.సావిత్రి బాయి పూలే వంటి వారు బాలికా విద్యకై ఎనలేని కృషి చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బాలికల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.అయితే ఇవి క్షేత్ర స్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. వీటిని మరింత పటిష్టంగా అమలు చేయాలి.అదే విధంగా బాల్య వివాహాలని నియంత్రణ చేయాలి. బాలికా విద్యను ప్రోత్సహించాలి.అప్పుడే వారి జీవితాల్లో వెలుగు జాడలు కన్పిస్తాయన్నారు. జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) వారు నిర్వహించిన సెలెక్షన్స్ లో కబడ్డీ నందు చంద్ర, కరాటే నందు ప్రకాష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, వెంకట లక్ష్మి, ఎస్తేరమ్మ,రాధ, భారతి, లక్ష్మి ప్రభావతి, హుస్సేన్ భాను,లక్ష్మయ్య, రవిశేఖర్, అల్లిపీరా, రఘునాథ్, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, సంజీవరెడ్డి, రమేష్, సుభాన్, విజయకుమార్, శివన్న, సురేష్, శ్రీనివాసులు, భూకాంతరెడ్డి, ప్రసాద్ రావు,ముని రాజు , మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.. సిపిఐ, ఏఐకేఎస్.



ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 11 విభారె న్యూస్:- కర్నూలు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పంపన్న గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాభావం వల్ల ప్రత్తి , వేరుశనగ , జొన్న, కొర్ర ఇతర పంటలు ఎండిపోయాయని, రైతులు పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలయ్యారని, కొందరు రైతులు రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ముగిసినందున రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయం లేక సాయం కోసం ఎదురు చూస్తున్నారని, కావున ప్రభుత్వం కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు. బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు రైతు సమస్యలపై వినతి పత్రాలు అందజేసినా వారు స్పందించటకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ40 వేల, ఉద్యాన పంటలకు లక్ష రూపాయల వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, పశుగ్రాసాన్ని రైతులకు ఇవ్వాలని, వలసల నివారణకు ఉపాధి హామీ పథకం కింద తక్షణం పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 16న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా చేపడతామన్నారు. ఈ మహా ధర్నాకు రైతులు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరేశ, కాజా, మల్లికార్జున, నాగేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


# చంద్రబాబు అక్రమ అరెస్టుపై సైకో పాలన





గోనెగండ్ల అక్టోబర్ 11 :-విభారె న్యూస్ ప్రతినిధి ;- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు బాబుతో మేము కార్యక్రమంలో భాగంగా ఈరోజు మండల కేంద్రమైనా గోనెగండ్ల బూత్ నెం-239,240 యస్సి కాలనీ లో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు గారి అక్రమ అరెస్టు గురించి సైకో పాలనా గూర్చి వివరిస్తున్న గోనెగండ్ల తెలుగుదేశం పార్టీ మండల,టౌన్ సీనియర్ నాయకులు

## సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన అవసరం బొగ్గుల తిక్కన్న



పెద్దకడుబూరు అక్టోబరు 11: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోనిఅక్టోబర్ 12 ఆర్టీఐ చట్టం - 2005 ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా సమాచార హక్కు చట్టంపై అవగాహన ప్రజలకు అవసరమని ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరులో ఆయన తిక్కన్న మాట్లాడుతూ ఆర్టీఐ చట్టాన్ని గూర్చి కనిస చట్టాలు పై అవగాహన లేకపోతే ప్రజలు ఎ విదంగా సమాజంలో వారి హక్కులు తేలియక పోతే ఏలా జీవించ గలరు నీరు గార్చే పనిలో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆర్టీఐ దినోత్సవం నిర్వహణకు నోచుకోవడంలేదన్నారు. ప్రభుత్వ అధికారులలోను దీనిపై అవగాహన కలనిపించడంలేదని, అధికారులు అప్రమత్తం కావాలన్నారు.

## ఆశా వర్కర్లకు అదనపు పని భారం తగ్గించాలి:ఏఐటీయూసీ నాయకుల డిమాండ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 11 :- జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లకు అదనపు పని భారం తగ్గించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ కు బుధవారం నాడు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఉన్నారు. అనంతరం పి సుంకయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్స్ గత అనేక సంవత్సరాల నుండి గ్రామీణ పట్టణ వార్డులలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కష్టపడు తున్నారు. అయితే సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత ఆశా వర్కర్లను బదిలీ చేసి ఏఎన్ఎంలు చేసే పనులు పూర్తిగా ఆశ వర్కర్స్ చేస్తున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190